నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
మంగళవారం
13,మే, 2025

# అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్‌గా గుండాల రఘు

**మంగపేట, మే 12(నవభూమి ):**తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ములుగు జిల్లా నియోజకవర్గ కన్వీనర్ గా ములుగు మండలం కాశిందేవపేట గ్రామానికి చెందిన గుండాల రఘును నియమించారు.ఆదివారం హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 33 జిల్లాల నియోజకవర్గ కన్వీనర్ల ఎంపిక కోసం హైదరాబాదులోనీ స్వర్ణలోక్ కాంప్లెక్స్ లో పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సమావేశ ప్రాంగణంలో 33 జిల్లాల నియోజకవర్గాల కన్వీనర్లు ఎంపిక కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు సి హెచ్ అవిలయ్య అధ్యక్షతన వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ 33 జిల్లాల నియోజకవర్గ కన్వీనర్ల కు నియామక పత్రాలు అందజేసి వారిని గ్రామాలలో అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసి మండల కమిటీలను ఎంపిక చేయాలని పిలుపునిచ్చారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం ఈ కమిటీలు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ గా గుండాల రఘుని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది నాకు రాష్ట్ర కమిటీ ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజుకి మరియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య కి మరియు ప్రధాన కార్యదర్శి



నాగరాజుకి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్యకి ములుగు జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతికి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దికొండ కాంతారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుండి అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు జనగాం రవీందర్ దులగొండ సాంబశివరావు గంగిలి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్,మిత్ర బృందం**



**కాటారం,మే 12 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య జన్మదిన వేడుకలను సోమవారం రోజున కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీ లో మిత్రులు అందరు కలిసి సమ్మయ్య తో కేక్ కట్ చేయించి,శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా పంతకాని సమ్మయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సంపూర్ణ ఆయు రారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అలాగే ప్రజా సేవలో అను నిత్యం పేద ప్రజల కోసం సహాయ పడటంలో ముందు వుండే వ్యక్తి అని అన్నారు.భవిష్యత్తు లో మరిన్ని పదవులు అధిరోహించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరి కుమార్ యాదవ్,హాట్కార్ రమేష్ నాయక్,గడ్డం కొమురయ్య యాదవ్,కుమ్మరి అశోక్,పంతకాని మల్లికార్జున్,పున్నం రమేష్, పెనుగొండ బాపు,బీరెల్లి మహేష్,దుంపల నవీన్, వెనుగంటి శశిధర్ రెడ్డి,మారుపాక రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకేషనల్ కాలేజ్ గుర్తింపు రద్దు చేయాలి

**ఎస్ఎఫ్ఐ కాటారం మండల శాఖ అధ్యక్షుడు తిట్టుల సాగర్**



**కాటారం,మే 12 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఎటువంటి అనుమతి లేకుండా నడుస్తున్న వివేకానంద ఒకేషనల్ కాలేజ్ గుర్తింపు రద్దు చేయాలని సోమవారం రోజున స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కాటారం మండల శాఖ అధ్యక్షుడు సాగర్ డిమాండ్ చేశాడు.ఒకేషనల్ కాలేజీలో ఉన్నటువంటి హాస్టల్ బిల్డింగ్,కాలేజ్ బిల్డింగ్ ఒకటేనని,ఎటువంటి టీచర్స్ లేకుండా ఒకరు ఇద్దరితో నడిపిస్తున్నారని,పిల్లల స్కాలర్షిప్ పై లక్ష్యంగా పిల్లల జీవితం నాశనం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులకు విద్యార్థులు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.వెంటనే ఉన్నత అధికారులు పరిశీలించి వివేకానంద ఒకేషనల్ కాలేజీ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు సాగర్ సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపాడు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన దుద్దిల్ల శ్రీనుబాబు



**కాటారం,మే 12 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రానికి చెందిన చీమల రమేష్ ఆదివారం రోజున మధ్యాహ్నం గుండె పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ఐటీ శాఖ మంత్రి సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న ఇంటిని కూల్చి వేశారని బాధితుల ఆరోపణ

**సూర్యాపేట జిల్లా(నవభూమి) :**నిర్మాణంలో ఉన్న ఇల్లు నేలమట్టం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల వివరాలు మేరకు సూర్యాపేట మండలం నల్ల చెరువు సమీపంలో సర్వే నెంబర్ 581లో 175 గజాలు గుండు సుజాత వెంకన్న వద్ద నుండి కొనుగోలు చేసినట్లు గడ్డమీద కళ్యాణి శంకర్ తెలిపారు.. ఆదివారం సాయంత్రం కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా వచ్చి తమని భయభ్రాంతులకు గురిచేసి నిర్మాణంలో ఉన్న తమ ఇల్లును పాక్షికంగా కూల్చివేశారని అన్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు రావడంతో వారు అక్కడి నుండి పరారు అయినట్లు తెలిపారు. గత రాత్రి 11:30 సమయంలో తన ఇంటిని పూర్తిగా కూల్చివేశారని ఆరోపించారు. అధికారులు విచారణ జరిపి తమకు సరైన న్యాయం చేయాలని బాధితులు కన్నీటి పరమయ్యారు...బాధితుల ఆరోపణలు..సూర్యాపేటకు చెందిన రెడబోయిన లింగయ్య, సురేష్ భూమి తమదంటూ భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. మేము ల్యాండ్ ఎవరు వద్ద కొనుగోలు చేశామనేది సాక్ష్యలతో సహా ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు..



## రాజీవ్ యువ వికాసం పథకానికి

# సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తి వేయాలి

◆ **తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**



**కాటారం,మే 12 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశాడు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ ఇబీసీ లలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5 లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించింది.ప్రభుత్వ నిర్ణయంతో 16 లక్షల మంది నిరుద్యోగ యువత,నిరుపేదలు, దళితులు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు స్వీకరణ పూర్తి అయిన తరువాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టడమే అవుతుంది అని విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం పేరుతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి నిరుపేద దళితునికి 12 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీ రూపాన ఇస్తామని అన్నారు.కాని ఇప్పటి వరకు ఊసే లేదని,ఒక లక్ష నుండి 4 లక్షల నిబంధన తో పేదల బతుకుల్లో ఎలాంటి మార్పు రాదని అన్నారు.కనీసం 10 లక్షలు వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధన ఎవరి ప్రయోజనాల కోసం అని,ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది పేదలకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదనీ అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి,సహాయ కార్యదర్శి మినుగు నగేష్,జిల్లా కార్యవర్గ సభ్యుడు దారకొండ సూర్య శంకర్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రజలకు మాట ఇస్తే తప్పుకునేదే లేదు

◆ **ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం** ◆ **ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క**
◆ **నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**



**మంగపేట, మే 12(నవభూమి ):**రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు.సోమవారం మంగపేట మండలం శనగకుంటగ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితకుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఎద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భూమి పూజ చేయడం సంతోషం కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో



జిల్లాలో ఎక్కడ మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరగాతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చొరువ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరువిషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజుపేటలో నూతన రామాలయంను ప్రారంభించిన మంత్రి సీతక్క



**మంగపేట, మే 12(నవభూమి):**ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామములో నూతనంగా నిర్మించిన రామాలయం దేవాలయం ను మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాములవారి దీవెనలు రాష్ట్ర ప్రజల మీద ఉండాలని అదే విధంగా ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉండాలని రాష్ట్ర ప్రజలు పచ్చని పంట పొలాలతో సుఖ సంతోషాలతో ఉండాలని రాముల వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్





**కాటారం,మే 12 నవభూమి ప్రతినిధి :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లి గ్రామానికి చెందిన చీమల రమేష్ గుండెపోటు తో మరణించగ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పెద్ది లక్ష్మయ్య కూతురు మౌనిక ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నాడు.అలాగే ఆదివారంపేట గ్రామంలో చీర్ల రాజిరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకుడు జక్కు రాకేష్,కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, వూర వెంకటేశ్వర్ రావు,గాలి సదువలి,పంతకాని సదువలి,ఉప్పు సంతోష్,ముల్కలపల్లి శ్రీలక్ష్మి ,తైనేని సతీష్ ,మానేం రాజబాపు,హనుమల రమేష్,మెడిగడ్డ దుర్గారావు,పెద్ది లక్ష్మయ్య,పాగే సమ్మయ్య,దేవ నాయక్,రాజకుమార్,మహేష్,కోట రమేష్,రత్న రమేష్ రెడ్డి,దుర్గం రాజేష్,ముంత బాపు,రాకేష్,తుంబర్ల రమణ,బోడ తిరుపతి, తుల్సేగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణా వైభోగమే వైభవంగా లక్ష్మీనృసింహుని తిరు కళ్యాణం

◆ **లక్ష్మీ నృసింహ స్వామికి పట్టు వస్త్రాలు, ముత్యాల తాళంబ్రాలు సమర్పించిన మంత్రి సీతక్క**




**మంగపేట. మే 12 (నవభూమి) :**ములుగు జిల్లా మంగపేట మండలం శ్రీహేమాచల క్షేత్రంలో( మల్లూరు గుట్ట) నెలకొని ఉన్న శ్రీలక్ష్మీ నృసింహ స్వామి తిరు కళ్యాణం సోమవారం మధ్యాహ్నం వైభవంగా జరిగింది. ఆలయ ఈఓ సత్యనారాయణ, కమిటి చైర్మన్ సురేష్ పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు, భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, వారి బృందం ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖర శర్మ, కారంపూడి పవనకుమారాచార్యులు తదితరుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణానికి మంత్రి సీతక్క పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నుండి కంచెర్ల గోపన్న వారసుడు కంచెర్ల శ్రీనివాస్ సైతం స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అందజేశారు. 101ఏళ్ల క్రితం భక్తులు బహుకరించిన బంగారు ఆభరణాలను అలంకరించి కల్యాణ మండపంలో ప్రతిష్టించారు. అనంతరం కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 12.08 గంటలకు అభిజిత్ లగ్నంలో ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో శ్రీ లక్ష్మీనృసింహస్వామికి పాణిగ్రహణం (జీలకర్ర బెల్లం) కార్యక్రమం నిర్వహించారు. మాంగల్య ధారణ కార్యక్రమం అనంతరం ముత్యాలతో తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కల్యాణ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తలంబ్రాలకోసం ఎగబడ్డ భక్తులుశ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్ల కళ్యాణంలో జీలకర్ర



బెల్లం, తాళిబొట్టు, తలంబ్రాల అనంతరం వివాహ తంతును పూర్తి చేసినట్లు రుత్వికులు ప్రకటించి స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను యాగశాలకు తరలించే క్రమంలో కళ్యాణ మండపంకు ఇరువైపులా ఉన్న భక్తులు కళ్యాణ మండపం పైకి ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో వారిని కంట్రోల్ చేయడం పోలీసులకు కష్టంగా మారింది. వెంటనే రోప్ పార్టీని రంగంలోకి దింపిన పోలీసులు ఉత్సవ విగ్రహాలను భారీ బందోబస్తు మధ్య యాగశాలకు సురక్షితంగా తరలించారు.చింతామణి వద్ద సందర్శకుల రద్దీబ్రహ్మోత్సవ కల్యాణం కు హాజరైన భక్తులు చింతామణి సెలయేరు సందర్శించి స్నానాలు చేసేందుకు నీటిని పట్టుకునేందుకు పోటీలు పడ్డారు. గర్భాయలయంలోని స్వామివారి పాదాల చెంత నుండి ప్రవహించే చింతామణి సెలయేటి నీటికి ఎంతో ప్రాముఖ్యత ఉండడంతో బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తులు చింతామణి చేరుకుని స్నానాలు చేసి



గర్భాలయంలో స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ. సోమవారం లక్షలాదిగా తరలి వచ్చిన భక్తుల సౌకర్యార్థం చింతామణి వద్ద స్నానపు గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. కళ్యాణం సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో మరిన్ని సౌకర్యాలు కల్పించాలి ఉండాల్సిందని అసౌకర్యాలపై భక్తులు అధికారుల తీరుపై విమర్శలు చేశారు.భక్తులకు నర్సింహాసాగర్ గ్రామస్తుల మహా అన్నదానంబ్రహ్మోత్సవం కళ్యాణం తిలకించేందుకు హాజరైన లక్ష మంది భక్తులకు సోమవారం మండలంలోని గాంధీనగర్, నర్సింహాసాగర్ గ్రామాలకు చెందిన దాతలు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణంకు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు



అన్నదాన నిర్వాహకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహుని ఆశీస్సులతో తమ గ్రామాల నుండి 15 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణం రోజు మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానంలో గ్రామస్తులు ఆచంట శ్రీనివాస్, దోనేపూడి ప్రభాకర్, దోనేపూడి వెంకట్రావు, ఈదుపుగంటి దేవేందర్, గాదె శ్రవణ్ కుమార్, నరసింహారావు, హరికృష్ణ, వెంకన్న, దొప్పలపాటి అప్పారావు, సీతారామయ్య, ఉప్పలపాటి ప్రభాకర్, మల్లేష్ యాదవ్, కరుటూరు సాయికుమార్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.భారీ బందో బస్తుబ్రహ్మోత్సవాలకు మంత్రి సీతక్క తో పాటు పలువురు ప్రముఖులు హాజరుకావడంతో ఏటూరునాగారం సబ్ డివిజన్ ఏఎస్పీ, సీఐ శ్రీనివాస్, ఎస్సై టీవీఆర్ సూరి ల ఆధ్వర్యంలో గుట్టపై భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏటూరునాగారం, కన్నాయిగూడెం ఎస్సైలతో పాటు హెడ్ క్వాటర్ నుండి మరో ఇద్దరు ఆర్ ఎస్సైలు సుమారు 117 మంది సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కల్యాణం తిలకించేందుకు మూడు రాష్ట్రాలకు చెందిన సుమారు లక్షకు పైగా భక్తులు వస్తున్నట్లు అంచనా వేసిన పోలీస్ అధికారులు పోలీస్, దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పెద్ద సంఖ్యలో కార్లు, ట్రావెల్స్ వెహికిల్స్, ఆటోలలో హాజరయ్యే భక్తుల కోసం గుట్టకు కిలోమీటర్ దూరంలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. పోలీసు బలగాలు ట్రాఫిక్ నియంత్రణకు అడుగడుగునా భద్రతా చర్యలు చేపట్టడం తో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. కళ్యాణం తర్వాత తిరుగు ప్రయాణంలో భక్తుల వాహనాల రద్దీ పెరగడంతో అక్కడక్కడ ట్రాఫిక్ జాం ఏర్పడి భక్తులు ఎండలో కొంత ఇబ్బంది పడ్డారు. జాతరకు హాజరైన భక్తుల భద్రతే లక్ష్యంగా తమ సిబ్బంది పని చేసినట్లు ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు బయలుదేరిన నేతకానీ నాయకులు

**మంగపేట, మే 12(నవభూమి ):**తెలంగాణా నేతకాని రాష్ట్ర కుల హక్కుల సంఘం ములుగు జిల్లా నేతకాని సంఘం అధ్యక్షులు జాడి రాంబాబు పిలుపుమేరకు కన్నాయిగూడెం, ఏటూరునాగారం,మంగపేట మండలల్లోని నేతగాని సంఘం నాయకుల పిలుపుమేరకు మంచిర్యాల జిల్లా చాకేపల్లి గ్రామం మండలం బెల్లంపల్లి నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి సోమవారం నేతకానీలు బయలుదేరారు.ఈ కార్యక్రమం లో నేతకానీ కులసంఘం జాతీయ సహాయ కార్యదర్శి సునార్కని నారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్రబాబు జాడి బొజారావ్,ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు,జిల్లా నాయకులు గౌరవ అధ్యక్షులు కొండగొర్ల పోషాలు బసారి హరికృష్ణ,నేతకానీ కుల సంఘం కన్నాయిగూడెం మండల అధ్యక్షులు( ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్)



సునార్కని రాంబాబు, బీమ్ సైనిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్,కన్నాయిగూడెం మండల ఉపాధ్యక్షులు కావిరి రాంబాబు, మండల నాయకులు చెన్నూరి సాంబయ్య, గోమస్ నరసింహారావు,రాష్ట్ర యూత్ నాయకులు సునార్కని సాంబశివ గట్టు నర్సింహులు, సునార్కని సురేందర్, కుమ్మరి కుమార్,జాడి నరేష్, జనగాం సంతోష్ దుర్గారావు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలులో సొసైటీపై ఆరోపణలు నిరాధారం

**పాల్వంచ టౌన్ మే 12 నవభూమి ప్రతినిధి:** వరి ధాన్యం కొలుగోలులో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ పై వస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని ముందస్తు చర్యగా సోములు గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిని తొలగింపు చర్యలు చేపట్టామని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ కార్యాలయంలో సోమవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ సొసైటీ ద్వారా ఐదు కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం మిల్లర్లకు పంపుతున్నామన్నారు. రైతులు విధిగా ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి తాలు లేకుండా,తేమ 17 శాతం ఎండబెట్టి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. నిబంధనల ప్రకారం వచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు విషయమై రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా నిబంధనలు అతిక్రమించినట్లయితే వారిపై చర్యలు తీసుకునేలా సొసైటీ పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించాలన్నారు. దాన్యం కొనుగోలు పై వచ్చిన ఆరోపణలకు సొసైటీ ఎలాంటి సంబంధం లేదని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు కనగల నారాయణరావు, చౌగాని పాపారావు, భూక్య కిషన్, సీఈవో జి లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి లక్ష్మి, శోభారాణి పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ మంగళవారం 13,మే, 2025

## మా స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపట్టారు..



**సూర్యాపేట జిల్లా(నవభూమి)** :నిర్మాణంలో ఉన్న ఇల్లు కూల్చారని వచ్చిన ఆరోపణలపై రెడ్డబోయిన లింగయ్య స్పందించారు. జిల్లా కేంద్రంలో ఆయన మాటలాడుతూ. సూర్యాపేట మండలం నల్ల చెరువు సమీపంలో సర్వే నెంబర్ 581లో 1.1 ఎకరం గుంట భూమి 40 సంవత్సరాల క్రితం సుచిత్ర దేవి దగ్గర కొనుగోలు చేసినట్లు తెలిపారు. గడ్డమీద కళ్యాణి శంకర్ కు గజం భూమి కూడా లేదని అన్నారు. తమ స్థలం అంటూ.. వారు మా ల్యాండ్ మీదకి ఎందుకు వస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు.. సంబంధిత శాఖ అధికారులు పూర్తి స్థాయి లో విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.మేము ఇల్లు కూలగొట్టలేదు. ఇలాంటి ఆరోపణలు మానుకోవాలిరౌడీలతో నిన్న సాయంత్రం ఇల్లు కూల్చామని, నైట్ సమయంలో పూర్తి గా నేలమట్టం చేసినట్లు మా పై ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.. తనే కావాలని కూలగొట్టి ఇలాంటి విమర్శలు చేస్తూ నిందలు వేస్తున్నారని వాపోయారు..

## లారీ ఢీ వృద్ధుడు మృతి




**మిర్యాలగూడ నవభూమి మే 12:-** మిర్యాలగూడ మండలం తుంగపాడు వద్ద నాగార్జునసాగర్ రోడ్డుపై సోమవారం ఉదయం లారీ ఢీ కొట్టగా నాగెల్లి రాములు(80) అనే వృద్ధుడు మరణించారు. త్రిపురారం మండలం కంపాలపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి రాములు చెన్నైపాలెం గ్రామంలోని తన మనవరాలు ఇంటికి వెళ్లడం కోసం తుంగపాడు గ్రామంలో ఆటో దిగి రోడ్డు దాటుతుండగా హాలియా వైపు నుండి మిర్యాలగూడ వైపుకు వస్తున్న ఎపి 07 టిహెచ్ 5769 అను నెంబర్ గల లారీ డ్రైవర్ తన లారీని అతివేగంగా జాగ్రత్తగా నడిపి నాగిల్లి రాములును టక్కరి ఇవ్వగా అక్కడికక్కడే కింద పడిపోయి తలకు కాళ్లకు చేతులకు బలమైన గాయాలు అయ్యినవి, వెంటనే చుట్టుపక్కల వారు అతడిని 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా ఉదయం 11:45 నిమిషాలకు చనిపోయాడనే విషయం మృతుని కుమారుడు నాగెల్లి శ్రీను ఫిర్యాదు చేశారు. మృతదేహానికి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ పోలీసులు తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల మే 13 నవభూమి:**వీపనగండ్ల మండల కేంద్రంలో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. కమలమ్మ 13500 /- గడ్డమీద భాగ్యమ్మ 5500/- బసవరాజ్ గౌడ్ 16000/- దయ్యపు సంధ్యారాణి 25000/- మద్దిలేటి 12,500 /- దయ్యపు చిన్నమ్మ 25 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు బసవరాజ్ గౌడ్, కావలి మహేష్, గోపి, యాదయ్య, సంఘం వెంకటయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులకు తమ కుటుంబానికి సహాయ నిధి చెక్కుల అందించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**కాటారం,మే 12 నవభూమి ప్రతినిధి:**కాటారం గ్రామ పంచాయతీ పరిధి లోనీ కాటారం గ్రామానికి చెందిన దాడిచెర్ల అశోక్ అనే రైతు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.అతని ఎద్దు సోమవారం రోజు ఉదయం విద్యుత్ షాక్ తో మృతి చెందింది.విషయం తెలుసుకొన్న విద్యుత్ శాఖ అధికారులు,వెటర్నరీ డాక్టర్ చనిపోయిన ఎద్దును పరిశీలించారు.చని పోయిన ఎద్దు విలువ సుమారు 45 వేలు ఉంటుందని యజమాని అశోక్ తమకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అధికారులను వేడుకున్నాడు.అధికారులు కూడా రైతుకు ప్రభుత్వం పరంగా సహాయం అందే లాగా కృషి చేస్తామని రైతుకు హామీ ఇచ్చారు.విద్యుత్ షాక్ తో తన దుక్కుటేద్దు చనిపోగా,వ్యవసాయం కుంటు పడేలా ఉందని రైతు వాపోయాడు. ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందేలా కృషి చేయాలని అధికారులను,నాయకులను వేడుకున్నాడు.

## వడదెబ్బతో మృతి చెందిన గండి పా చెల్లెమ్మ

### భౌతిక దేహానికి మారపల్లి.రవి నివాళులు

### మృతురాలు ఆత్మకు శాంతి చేకూరాలని


### ప్రగాఢ సంతాపం

**జనగామ నవభూమి ప్రతినిది మే 12 :**75 సంవత్సరాల వృద్ధురాలు వడదెబ్బతో ఆకస్మికంగా మృతిచెందిన గండి.పో చెల్లమ్మ బోతిక దేహానికి జిల్లా మాదిగ రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలోమాజీజడ్పీస్టాండింగ్ కమిటీ చైర్మన్,స్టేషన్ ఘనపూర్ జడ్పీటిసి మారపాక రవితో కలసి,సోమవారం మాజీ జడ్పీటీసీ గుర్రం.యాదగిరి, డాక్టర్ కొంగరి కుమార్లు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.మృతురాలు ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. అనంతరం మాజీ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతురాలు కుమారుడు యాదగిరితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓధార్చారు.



# ఘనంగా ఎరుకలి నాంచారమ్మ కళ్యాణం

◆ ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు ◆ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ కుంభ రవిబాబు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 12** :ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పూజలో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.కళ్యాణంలో పాల్గొన్న ఆలయ చైర్మన్లు. మన సాంప్రదాయాలు, ఆచారాలతోనే మన సంస్కృతి కలిసి ఉందని ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ కుంభ రవికుమార్, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో సోమవారం తెలుగు ఉమ్మడి రాష్ట్రాలలో ఎరకల కులస్తుల ఆరాధ్య దైవమైన ఎరుకలి నాంచారమ్మ దేవాలయ వార్షికోత్సవాన్ని ప్రభుత్వ అలంచనాలతో అమ్మవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద బ్రాహ్మణ మంత్రం చర్ల మధ్య ఎరకలి నాంచారమ్మ సోదయ్య కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తో పాటు ఉమ్మడి రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కల్యాణాన్ని తిలకించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై ఏర్పాటు చేసిన ప్రత్యేక నిర్వహించారు వీరిని



కమిటీ కన్వీనర్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.సాయంత్రం వేళ శివసత్తులవిన్యాసాలతో, పోతరాజుల ఆటపాటలతో డప్పు వాయిద్యాల మధ్య కోలాట నృత్యాలతో అమ్మవారికి బోనాల ఊరేగింపులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాల పర్యవేక్షణ మండల ఇంచార్జ్ తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎస్సై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బందోస్త పర్యవేక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో. తెలంగాణ ప్రదేశ్ ఎరకలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతాడి కుమార్, తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర ఎరకల సంఘం కుర్రు అధ్యక్షులు కూతాడి రాములు, జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులు కూ తాడి భాస్కర్,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ అందాల హరీష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బందారూపు సుమలత లక్ష్మణ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పడాల సతీష్ చారి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట బాబు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోడల భూషణ్, గౌడ సంఘం నాయకులు సదానంద గౌడ్,నాయకులు తోట బాబు, నాయకులకు కూతాడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### మీ సేవా కేంద్రాల్లో నూతన ఆధార్ కార్డుల

# జారీ ప్రక్రియ కాని వైనం

**మిర్యాలగూడ నవభూమి మే 12:-** గత 4 నెలలుగా మీ సేవా కేంద్రాల్లో నూతన ఆధార్ కార్డులు, కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, అసహనం వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్పీ క్యాంపులో ఒక మీ సేవా కేంద్రం, బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో మీ సేవా, ప్రధాన తపాల కార్యాలయంలో మీ సేవా, రెడ్డి కాలనీలో ఒక మీ సేవా, మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో మీ సేవా కేంద్రాలు పని చేస్తుండగా వాటిలో నూతన కార్డుల జారీ ప్రక్రియ జరగడం లేదు. ఇటీవల ప్రభుత్వ, ప్రైవేట్ పనులకు, పాఠశాలల్లో ప్రవేశాల కోసం విద్యార్థులకు ఆధార్ కార్డులు తప్పని సరి కాగా ఆధార్ పొందేందుకు మీ సేవా కేంద్రాల చుట్టూ చక్కర్లు కొట్టాల్సి వస్తుంది. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు ఎల్కెజీలో ప్రవేశ సమయంలో ఆధార్ కార్డులు అడుగుతున్నారు. ఇప్పటి వరకు ఆధార్ పొందని చిన్నారులకు పాఠశాలల్లో ప్రవేశాలు ఇబ్బందికరంగా మారాయి. అదేవిధంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తుదారులకు ఆధార్ కార్డు తప్పనిసరి కాగా ఆధార్ కార్డు జారీ ప్రక్రియ జరగక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిసింది. తాను 2019లో వివాహం చేసుకున్నానని వేరుగా కొత్త రేషన్ కార్డు కోసం గతంలో తల్లితండ్రుల




కార్డు తాను తన ఇల్లాలు నుండి పేర్లు తొలగించుకుని దరఖాస్తు చేసుకోవాలని అనుకుని పట్టణంలోని మీ సేవా కేంద్రాలకు వెళితే ఆధార్ కార్డుల జారీ ప్రక్రియ జరగడం లేదంటున్నారని గాంధీ నగర్ వాసి రామకృష్ణటఆర్కే) పేర్కొన్నారు. అదేవిధంగా దామరచర్ల, వేములపల్లి, మాడ్గులపల్లి, అడివిదేవులపల్లీ మండల ప్రజలు కూడ ఆధార్ కార్డుల మిర్యాలగూడ మీ సేవా కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. కొత్త ఆధార్ కార్డుల జారీ ప్రక్రియ జరగక పోవడంతో వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మీ సేవా కేంద్రాల్లో నూతన ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### వచ్చేవర్షా కాలంలోపు ఎత్తిపోతల పథకంతో

# గ్రామ రైతుపంటలకు గోదావరి నీళ్లుఅందిస్తా

◆ మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి








**జనగామ నవభూమి ప్రతినిది మే 12 :**వచ్చే వర్షాకాలంలోపు ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులు పూర్తి చేసి ధర్మాపురం గ్రామ రైతుల పంటలకు గోదావరి జలాలు అందిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ధర్మసాగర్ మండలం ధర్మాపురం గ్రామంలో 60లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిదులుగా పాల్గొని సోమవారంప్రారంభించారు.ఈసంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనేఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని అన్నారు. ఇప్పటికే ధర్మాపురం గ్రామానికి 25ఇల్లు మంజూరు చేసానని, త్వరలోనే మరో 25ఇల్లు మంజూరు ఇస్తాననిహామీఇచ్చారు. ఎత్తిపోతల పథకం ద్వారా నష్కల్ నుండి వంగాలపల్లి వరకు పైప్ లైన్ పనులను పూర్తి చేసి వచ్చే వర్షాకాలం వరకు పంట పొలాలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అయితే పైప్ లైన్ ఏర్పాటుకు రైతులు సహకరించాలని కోరారు. పైప్ లైన్ వల్ల వ్యవసాయానికి ఎలాంటి ఆటంకం కలగదని అన్నారు. గ్రామానికి సాగు నీరు రావాలంటే పైప్ లైన్ పూర్తి కావాలని. గ్రామ ప్రయోజనాలకు గ్రామ ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని కోరారు.ఇప్పుడు 60లక్షల రూపాయల సిసిరోడ్లనుప్రారంభించుకున్నాం.అన్నారు. త్వరలోనే మరో 25 లక్షల సిసి రోడ్లు మంజూరు ఇస్తానని వెల్లడించారు. ఇప్పటికే గ్రామంలో ముదిరాజ్, యాదవ కమ్యూనిటీభవనాలకుమంజూరుఇచ్చానని వాటి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎస్సీ కాలనీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ బోర్ వెల్,స్నానపుగదులనుమంజూరు చేస్తానని వెల్లడించారు. అలాగే గ్రామంలో మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ నిధులనుండి15రోజులలో మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఎంపిడివో, పంచాయతీరాజ్ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ వసతులకై నూతన ట్రాన్‌ఫార్మర్ల ఏర్పాటు: ఎమ్మెల్యే

**పాలకుర్తి నవభూమి మే 12 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో విద్యుత్‌సరఫరా మెరుగుపరచడానికి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో 25 కెవిఏ డీటీఆర్ ను ఫైర్ స్టేషన్ సమీపంలో, 63 కేవీఏ ట్రాన్స్ఫార్మర్లను బైపాస్ రోడ్డులో, పట్టణంలోని ఎస్సి కాలనీలో,కార్మెల్ స్కూల్ వద్ద ప్రారంభించారు.ఈ ట్రాన్స్ఫార్మర్లు ఆయా ప్రాంతాల్లో అధికంగా ఉండే లోడ్‌ను తగ్గించి, నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు ఉపయోగపడనున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..వేసవి కాలంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరుగుతుందని,ఫ్యాన్‌లు, ఫ్రిడ్జ్‌లు, ఏసీలు వంటి ఉపకరణాల వాడకం పెరిగిన నేపథ్యంలో పాత ట్రాన్స్ఫార్మర్లు భరించలేక కరెంటు తేడాలు రావడం ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకుని కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయించామన్నారు.తద్వారా ఓవర్‌లోడ్ సమస్యలు తగ్గి, నిరవధిక విద్యుత్ సరఫరా అందేలా చూస్తామని పేర్కొన్నారు.తద్వారా ప్రజలకు తక్కువ వోల్టేజ్ సమస్యలు నివారించబడతాయని, విద్యార్థులు, విద్యుత్ ఆధారిత వ్యాపారాలు,ఇంటి వినియోగదారులందరికీ ఇది ఎంతో ఉపయుక్తంగా మారుతుందని ఎమ్మెల్యే వివరించారు.అలాగే, త్వరలో మరిన్ని ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని



కుమారస్వామి,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న,ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్,సీనియర్ నాయకులు పన్నీరు వెంకన్న, కామరపు సునీల్,నలమాస రమేష్,పెనుగొండ రమేష్,నారగోని ఎల్లయ్య,ఎస్సి సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్,గోనె మహేందర్ రెడ్డి,రిటైర్డ్ టీచర్ దీపక్,శోభన్ బాబు,విద్యుత్ శాఖ అధికారులు,స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీ ఐఐటీలో పిహెచ్డి ఇంటర్వ్యూకు బౌతు మహేష్




**మహాముత్తారం మే12 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన బౌతు యశోద- రాజయ్య దంపతుల కుమారుడు బౌతు మహేష్ అనే యువకుడు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీలో పీహెచ్డీ చేసేందుకు తెలంగాణ రాష్ట్రం నుండి మెరిట్ సెలక్షన్ లో ఎంపికై ఇంటర్వ్యూ కొరకు పిలుపు రావడం జరిగిందన్నాడు. తను ఆటోమేషన్ స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ అనే అంశంపై పరిశోధన చేస్తున్నట్లుగా తెలిపాడు. చిన్నప్పటినుండి విద్యాభ్యాసంలో చురుకుగా రాణిస్తున్న మహేష్ ఎంటెక్ కంప్లీట్ చేసి ఎంటెక్లో టాపర్గా నిలిచినట్లు తెలిపాడు. తన గురువు డాక్టర్ బుర్ర శ్రీనివాస్ మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ గైడెన్స్ తో ఐఐటికీ వెళ్తున్నట్లు తెలిపాడు. అలాగే వివిధ కంపెనీలలో పనిచేసి అనుభవం పొందినట్లుగా తెలిపాడు. భారతదేశంలో ప్రముఖ కంపెనీ అయిన ప్యారస్ డిఫెన్స్ స్పేస్ టెక్నాలజీ లిమిటెడ్ లో మేనేజ్మెంట్ ట్రైని చేశానని తెలిపాడు. అదేవిధంగా మిర్రంట్ ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లో సర్వీస్ ఇంజనీర్ గా పనిచేశానన్నాడు. ఇటీవల విడుదలైన గ్రూపు 2 ఫలితాలలో క్వాలిఫై అయినట్లు మహేష్ తెలిపాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తాను ముందుకు వెళుతున్నట్లు మహేష్ తెలియజేశాడు. ఇంకా ఉన్నత చదువులు చదివి పట్టుదలతో సంకల్పించిన ఆశయాన్ని పరిశోధనలను తప్పకుండా సాధిస్తానని తెలిపాడు. సెల్ ఫోన్లకు అంకితమై సమయాన్ని వృధా చేస్తున్న నేటి యువతరానికి మహేష్ ఒక ఆదర్శవంతమైన యువకుడని పలువురు అభినందిస్తున్నారు.

## కాళేశ్వరంలో పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**కాటారం,మే 12 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో సోమవారం రోజున మంథని నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చాడు. వివరాల్లోకి వెళితే కాళేశ్వరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత గారి తండ్రి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశాడు.అలాగే కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ కామిడి రాం రెడ్డి కి గుండె కు సంబంధించి శస్త్ర చికిత్స జరుగగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా వైశాఖ పౌర్ణమి రథోత్సవం



**పాలకుర్తి నవభూమి మే 12:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో వైశాఖ పౌర్ణమి పురస్కరించుకొని మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అధికారులు సోమవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అర్చకుల మంత్రోత్సవాల నడుమ ఉదయం 5 గంటల ప్రాంతంలో ఉత్సవ గ్రహమూర్తులను రథముపై ఏర్పాటు చేసి రంగురంగుల పూలతో అలంకరించారు.అనంతరం వాహన సేవకులు(పద్మశాలి కులస్తులు) రథోత్సవాన్ని తీసుకుని ఆలయం నుండి గుడివాడ చౌరస్తా మీదుగా బొడ్రాయి, రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి ఆలయ వరకు రథయాత్ర కొనసాగించారు.ఈ సందర్భంగా భక్తులు స్వామివార్లకు మంగళ హారతులు కొబ్బరికాయలు కొట్టి వారి భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, ఆలయ సిబ్బంది బెల్లి యాకయ్య, గూడూరు నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో వీర జవాన్‌కు నివాళులు

**మిర్యాలగూడ నవభూమి మే 12:-** మిర్యాలగూడ భారత్ పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన అమర సైనికులు, ఎపికి చెందిన అమరుడైన వీర జవాన్ మురళినాయక్ కు సోమవారం రాత్రి మిర్యాలగూడ జర్నలిస్టులు స్థానిక తెలంగాణ అమరావీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదొద్దీన్ మాట్లాడుతూ భారత్- పాక్ యుద్ధంలో శత్రువు సైన్యంపై సైనికులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడారని కొనియాడారు. అమర జవాన్ మురళి నాయక్ దేశానికి చేసిన సేవలు, వీరోచిత పోరాటం మరువలేనిది అన్నారు. మురళి నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన పోరాటం వృథాపోదన్నారు. ఆయన కుటుంబానికి జర్నలిస్టులు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అస్లాం, అయుబ్, వాడపల్లి రమేష్, నాజిమ్, గుండా మహేష్, నరేందర్ రెడ్డి, మంద సైదులు, బొంగరాల మట్టయ్య, గద్దల జయరాజు, శ్రీను, లక్ష్మణ్, జంగా లక్ష్మణ్ యాదవ్, పి.బాలాజీరావు, కట్టా బాబు, హరీష్, భాస్కర్, కాతోజు నాగచారి, రాచకొండ రమేష్, మందా లక్ష్మణ్, వెంకట్, ఎస్.శివయాదవ్, నల్లగంతుల నాగభూషణం, కందుకూరి సుదర్శన్, అలుగుబల్లి వెంకట్, నాగేందర్, కె.నరసింహ, రాయించి నాగేష్, ఇటికాల శివ, మాణిక్యం, ఉమర్ అఖిల్, హాఫిజ్ రఫీ పాల్గొన్నారు.



## పోలంపల్లి నుండి అలుగువాగు వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలి

### జిల్లా తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ గొరిగే కిరణ్



**మహాముత్తారం మే12 నవభూమి:** మహాముత్తారం మండలంలోని పోలంపల్లి గ్రామం నుండి అలుగు వాగు వరకు ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ గొరిగే కిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. పోలవరం చెరువు ఆయకట్టు కింద 2000 ఎకరాల పొలాలు, చేనులు ఉన్నాయని అలగువాగు దగ్గర వంతెన లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు. పోలంపల్లి గ్రామానికి చెందిన గొరిగే కిరణ్ కొంతమంది రైతుల సహకారంతో పోలంపల్లి నుండి అలుగాగు వరకు మట్టి రోడ్డు పోసినట్లు తెలియజేశాడు. దాదాపు 50 వేల ఖర్చు అయిందని తెలిపాడు. ఇదంతా వ్యవసాయ రైతుల కోసం తాత్కాలికంగా రోడ్డు వేయడం జరిగిందని వర్షాకాలంలో అకాల వర్షాలకు మట్టి కొట్టుకపోతుందని, గుంతలు ఏర్పడతాయని, రోడ్డు అంత బురదమయం అవుతుందన్నారు. ఈ మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు అనేకసార్లు విన్నవించిన పట్టించుకో లేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పోలంపల్లి నుండి అలుగు వాగు వరకు సిసి రోడ్డు మంజూరు చేసి నిర్మించాలని, అలుగువాగు దగ్గర రైతుల రాకపోకలకు అనుగుణంగా వంతెన ఏర్పాటు చేయాలని వివిధ గ్రామాల రైతులు, ప్రజల పక్షాన కిరణ్ ప్రభుత్వాన్ని కోరారు.

## మున్సిపాల్టీ అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిది మే 12 :**పట్టణంలోని మున్సిపల్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగాపూర్తి కావాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు బతుకమ్మ కుంట అభివృద్ధిపనులు సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గరలోనీ నిర్మాణంలో ఉన్న లేబర్ ఆఫీస్, చీటకోడూరులో జరుగుతున్న ఇంట్రా పైప్లైన్ పనులను సోమవారం అదనపు కలెక్టర్ పరిశీలించారు ఈసందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ఈఅభివృద్ధిపనులన్నీ నిర్దేశిత గడువులోగ పూర్తవ్వాలని త్వరగా అందుబాటులకి తీసుకరావాలని,పనులన్నీ నాణ్యతతో జరగాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి, ఈ రాజ్ కుమార్, ఏఈ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.9 కోట్లలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

### అభివృద్ధి అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే అభివృద్ధి





**మిర్యాలగూడ నవభూమి మే 12:-** దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామం నుండి వయా మిట్టగూడెం కొత్తగూడెం వరకు డబుల్ రోడ్డు 9 కోట్ల రూపాయలతో సోమవారం మిర్యాలగూడ శాసనసభ్యులు అన్న బిఎల్ఆర్, శాసనమండలి సభ్యులు కె.శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సి చొరవ తీసుకొని మాట్లాడి మంజూరు చేయించారని గ్రామస్థులు తెలిపారు. అభివృద్ధి పనులను గ్రామ పెద్దలు గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించినందుకు వారికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు దిలావర్ పూర్ గ్రామ ప్రజల తరపున తెలిపారు.అతి త్వరలో ఇందిరమ్మ కాలనీ నుండి (వయా చింతపల్లి) దిలావర్ పూర్ వరకు11 కోట్లతో మిర్యాలగూడ నుండి వయా టీక్య తండా, కొత్తపేట, గోనియా తండా, కేజేఆర్ కాలనీ, కేతావత్ తండా, దిలావర్ పూర్ వరకు 15 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు అతి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు.

## తునికాకు సేకరణ ప్రారంభం



**మహాముత్తారం మే12 నవభూమి:** మహాముత్తారం మండలంలో తునికాకు సేకరణ ప్రారంభమైంది. అడవి తల్లిని నమ్ముకుని జీవన ఉపాధి పొందే ఆదివాసీలు, గిరిజనలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారంగా అడవికి వెళ్లి తునికాకు చెట్ల నుండి ఆకులు కోసి మూటలు కట్టి ఇంటికి తీసుకువచ్చి ముచ్చట్లు చేస్తూ ఆకులు పేరుస్తూ కట్టలు కట్టి అమ్ముతుంటారు. ఈ సంవత్సరం కళ్ళేదారు కట్టకు మూడు రూపాయల చొప్పున చెల్లిస్తున్నట్లుగా సమాచారం. వేసవి కాలంలో పనులేమీ లేక ఖాళీగా ఉండే జనాలంతా అడవి బాట పట్టి చెట్లకున్న ఆకుల కోసుకొని అమ్ముకొని జీవన ఉపాధి పొందటం ఆనవాయితీగా వస్తున్న అందరికీ తెలిసిన విషయం. మొత్తం మీద ఈ సంవత్సరం తునికాకు సేకరణ జరుగుతుందా జరగదా అన్న సందేహంలో జనాలుండగా ఒకవైపు పల్లెల్లో ఎట్టకేలకు తునికాకు సేకరణ ప్రారంభమైనట్లు సమాచారం.

## గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు మెచ్చి ఎస్ఎస్సి

# ఫలితాల్లో మెరిసిన విద్యార్థులకు ఘన సన్మానం

◆ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి మే 12 :** డాక్టర్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..ఎస్ఎస్సిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం అభినందన కార్యక్రమం నిర్వహించగా, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడంలో ముందుండే డాక్టర్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్, ఈసారి పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 140 మంది విద్యార్థులను గుర్తించి ఘనంగా సత్కరించిందన్నారు.2024%-%25 విద్యా సంవత్సరంలో జరిగిన ఎస్ఎస్సి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందన్నారు.ఈ వేడుకకు ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి ప్రత్యేకంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ మాట్లాడుతూ..పల్లెల్లో చదువుతున్నా, పట్టుదలతో చదువుకుంటూ ఉన్నత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను సత్కరించడం అనేది ఒక సాంఘిక బాధ్యత.ఇలాంటి కార్యక్రమాల వల్ల చదువులోనే కాక, జీవితంలో విజయం సాధించాలనే స్ఫూర్తి విద్యార్థులకు కలుగుతుంది.ఝాన్సి రాజేందర్ రెడ్డి ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం.రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆదర్శ కార్యక్రమాలు విస్తరించాలి, అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ట్రస్ట్ చైర్మన్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..విద్య అనేది మానవ జీవితంలో మార్పును తీసుకురాగల సాధనం. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు లేకపోయినా,వారు చూపించే పట్టుదల ఎంతో ఆశాజనకంగా ఉంటుంది. అటువంటి విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు మార్గదర్శనం చేయడమే మా లక్ష్యం.ఈ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మెరుగైన విద్యా అవకాశాలు, ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈవెంట్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.కొందరు తల్లిదండ్రులు కన్నీళ్లతో తమ పిల్లల విజయాన్ని చూసి ముచ్చటపడ్డారు.ఉపాధ్యాయులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ విద్యార్థులు కూడా కార్యక్రమానికి హాజరై, అభినందనలు తెలియజేశారు.పరిసర గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ఒక పెద్ద వేదికగా నిలిచింది.ముఖ్యంగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థుల పేర్లను స్టేజిపై ప్రకటించి, అందరినీ అలరించారు.విద్యార్థుల విజయ గాథలు విన్న ప్రేక్షకులు చప్పట్లతో వారిని గౌరవించారు.కార్యక్రమం చివరలో, ట్రస్ట్ వాలంటీర్లు సమాజంలో విద్యాభివృద్ధికి తమ భాగస్వామ్యాన్ని తెలియజేస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాల పట్ల తమ కట్టుబాటును తెలియజేశారు.

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా ఇబ్బందులు లేకుండా జరగాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



**జనగామ నవభూమి ప్రతినిది మే 12:**ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా ఎలాంటిఇబ్బందులు లేకుండా వేగవంతంగా జరగాలని అదనపుకలెక్టర్(రెవెన్యూ)రోహిత్ సింగ్ అన్నారు సోమవారం చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట, క్రిష్టాజీ గూడెం, చిల్పూర్ అలాగే పాలకుర్తి మండలం లోని గూడూరు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు ఈసందర్బంగా కేంద్ర నిర్వాహకులకు పలు ఆదేశాలిచ్చారు.ముందుగా ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోలుకి సంబందించిన రిజిస్టర్లను అదనపు కలెక్టర్ పరిశీలించారుకొనుగోల్లో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం తరలించా లన్నారు..గన్ని బ్యాగ్లలో,రవాణాలోఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లు, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మాటలతో చెప్పడం కాదు

# పనులు చేసి చూపించడమే తెలుసు

◆ కొంత మంది కావాలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు ◆ నిరాధరమైనఅసత్యఆరోపణలుచేస్తున్నారు

◆ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధిపనులను చూసిన కూడా జ్ఞానం వస్తలేదు ◆ ప్రజలు తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తా





**జనగామ నవభూమి ప్రతినిది మే 12 :**మాటలతో చెప్పడంతో కాదనీ పనులు చేసి చూపడమే తెలుసని,నియోజక.వర్గంలోనిజరిగే అభివృద్ధిని చూసినా కూడా కొంత మందికి జ్ఞానం వస్తాలేదని మాజీఉపముఖ్య మంత్రి,,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియంశ్రీహరి విమర్శించారు. 800కోట్లుకాకపోయిన 8పైసలుకూడా తేలేద%శీ%టున్నవారునియోజక వర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న 100 పడకల అస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణాలను చూసయినా బుద్ధి తెచ్చు కోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న బంజారా భవన్ 100 పడకల అస్పత్రినిర్మాణపను లనుపరిశీలించి శంకుస్థాపన శిలాఫలకాలను ఎమ్మెల్యే సోమవారంఆవిష్కరించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలకు 77కోట్లతో పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు దాదాపు 20 తండాలకు38కిలోమీటర్ల మేర బీటి రోడ్లను వేయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 17వేల ఓట్ల జనాభా ఉన్న ఉన్న గిరిజనులకు నియోజకవర్గ కేంద్రంలో బంజారా భవన్ ఉండాలని 2కోట్లతో నిర్మాణానికి మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. నియోజకవర్గంలో నూతన గ్రామపంచాయతీలయిన ఎనిమిది గిరిజనతండాలకు 1కోటి 60లక్షలు మంజూరు అయ్యాయని,అలాగేనియోజకవర్గకేంద్రంలో 63లక్షలతో ఎస్టీ హాస్టల్ భవన నిర్మాణ పనులు చేసుకున్నామని త్వరలోనే ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు.బంజారా భవన్వద్ద లేవలింగ్, డైనింగ్హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంచేయాలనిఅధికారులకు సూచించారు. తండాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని వివరించారు.అతిత్వరలోనే స్టేషన్ఘనపూర్ రూపురేఖలు మారబోతున్నాయనిఅన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 70కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు, వాటికీ వీలైనంత మంజూరు తీసుకువచ్చి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 26కోట్లతో డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, 100పడకల అస్పత్రి నిర్మాణం డిగ్రీ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వంటిపనులుజరుగుతున్నాయనితెలిపారు. అయిన కొంత మంది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,రాజకీయ విమర్శలు చేయడంలో తప్పులేదని కానీ అసత్యప్రచారాలుచేయవద్దనిసూచించారు. నియోజకవర్గంలో జరిగేఅభివృద్ధి పనులను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. ఎవరెన్ని అసత్య ఆరోపణలు చేసిన కూడావెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళు_న్నానని, నియోజకవర్గ ప్రజలు సంగర్వాంగ తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీఇచ్చారు.ఈకార్యక్రమంలో గిరిజన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపీ వంశీకృష్ణ



**కాటారం,మే 12 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో కొద్ది రోజుల క్రితం ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన దన్వాడ గ్రామానికి చెందిన తులిసేగారి రాజలింగు కుటుంబాన్ని సోమవారం రోజున పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశాడు.హమాలీ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్న రాజలింగు గారి ఆకస్మిక మరణం కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచి వేసిందని అన్నాడు. బాధిత కుటుంబానికి ఆర్థికంగా,న్యాయపరంగా ప్రభుత్వం తరఫున సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఇలాంటి ఘటనల్లో బాధిత కుటుంబాలు అనాథలుగా మిగలకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు.అలాగె కాటారం మండలం సబ్ స్టేషన్ పల్లికి చెందిన తోట రవి (వయస్సు.42) కొద్ది రోజుల క్రితం ఇసుక లారీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాళ్ళు కోల్పోయిన ఘటనపై కూడా ఎంపీ వంశీకృష్ణ స్పందించారు.ఈ సందర్భంగా వారి గృహానికి వెళ్లి కలిసి సానుభూతి వ్యక్తం చేయడమే కాకుండా,మెరుగైన వైద్యం,ప్రభుత్వ సహాయం అందేలా చూడనున్నట్లు హామీ ఇచ్చారు.





# ప్రజావాణి వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

◆ సమస్యలు పెండింగ్లో ఉండొద్దు ప్రభుత్వ పథకాలఅమలులోమండలస్పెషల్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిది మే 12 :**ప్రజావాణి వినతులపై ప్రత్యేకదృష్టి పెట్టాలని సమస్యలను పెండింగ్లో ఉండొద్దని వెంటనే పరిష్కరించి ప్రభుత్వ పథకాల అమలులోమండల స్పెషల్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ అన్నారు.సోమవారం ప్రజావాణి కార్య క్రమాన్ని పురస్కరించుకొని కలెక్టరెట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్లతో కలిసి కలెక్టర్ ప్రజల సమస్యలపైన వినతులను స్వీక రించారు.అట్టి వినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్క రించాలని.ఎలాంటి పెండింగ్లో లేకుండా చూడాలన్నారు. వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్ర స్థాయిలో త్వరగా విచారణతో వివిధ సమస్యలపైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాలన్నారు.అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులతో అలాగే జూమ్ మీటింగ్ ద్వారా తహసీల్దార్లతో కలెక్టర్ పలు అంశాల మీద రివ్యూ చేసారు.ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందడం కోసం మండల స్పెషల్ అధికారుల పర్యవేక్షణ చాలా కీలకమన్నారు ఇందిరమ్మ ఇళ్లకు సంబందించిన క్షేత్రస్థాయివెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చుడాలని, అలాగే ఇప్పటివరకు వెరిఫికేషన్ పూర్తి చేసిన వాటిని ఆన్లైన్లో త్వరగా నమోదు అయ్యేలా మానటరింగ్ చేయాలన్నారు .రాజీవ్ యువ వికాస పథకంకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా జరుగుతున్న సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ ను పూర్తి చేసి ఫైనల్ లిస్ట్ ను సంక్షేమశాఖ అధికారులు త్వరగా సమర్పించాలన్నారు .ఇప్పటివరకు ధాన్యంకొనుగోలు చెల్లింపుల్లో జనగామ జిల్లా మొదటి స్థానంలోనేఉందని. ఇదేస్థానం కొనసాగాల%శీ%టే మరో15 రోజులు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు తేమ శాతం వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు అవ్వాలని, ఆవివరాలను ఒపిఎంఎస్ లో నమోదు కావాలని,రవాణాకి సంబందించిన ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మండల అధికారులు, స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు .అలాగే వేసవి కాలం ముగిసే వరకు తాగు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు గ్రామీణఉపాధిహామీపథకంకి సంబందించిన త్వరగా పనులను ఫైనల్ చేయాలనీ, పేమెంట్ అయిన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులకు వెంటనే ప్రొసీడింగ్ఇవ్వాలన్నారు .జిల్లాలోని వివిధ పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులు జరుగుతున్నాయని మండల స్పెషల్ అధికారులు అట్టి క్యాంపులను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించా లన్నారు కలెక్టరెట్ గురించి మాట్లాడుతూ ప్రతీ ఫ్లోర్లో సానిటేషన్ నిర్వహణ పక్కాగా ఉండాలని ప్రతీ కార్యాలయంలో సిబ్బంది సమయానికి అటెండెన్స్ కరెక్టు ఉండేలా అన్ని శాఖల అధికారులు చూసుకోవాలని... ఆకస్మిక తనిఖీలు మళ్ళీ ఉంటాయని.ఆసమయంలో ఎలాంటి తేడా అయిన గమనిస్తే చర్యలు తప్పవన్నారు ఈనాటి గ్రీవెన్స్ లో 47 వినతులురాగా అందులో నుండి కొన్నింటి వివరాలు తెలిపారు.ఘనపూర్ మండలంకి చెందిన సరిత అనే మహిళా నర్మెట్ట మండలంలో తన తండ్రి నరసయ్యకు చెందిన మూడు ఎకరాల భూమిలో రావలిసిన భూమిని కూడా అక్క అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుందని వారిపై. తగు చర్యలు తీసుకోని. తనకు రావలిసిన భూమిని ఇప్పించమని దరఖాస్తును చేసుకున్నారు.కరీంనగర్ నివాసి ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అనే వ్యక్తి బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామం లో తనకు ఉన్న6ఎకరాలభూమిని మరొకరుఅక్రమంగా పట్టా మార్పిడి చేసుకున్నారని.దానిని రద్దు పరిచి తిరిగి తమ పేరున పట్టా నమోదు చేసుకో న్యాయం చేయగలరని విన్నవించు కున్నారు.ఘనపూర్కి చెందిన క్రాంతికుమార్ కొత్త రేషన్ కార్డు ఇప్పించాలని కోరారు.రఘునాథ్ పల్లి మండలం కోమల్ల గ్రామానికి చెందిన భాస్కర్, జనగామ మండలం పెద్ద పహాడ్కి చెందిన ప్రశాంత్ అనే దివ్యాంగులు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు.ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీ ఓ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# హామీ ఇచ్చేంత వరకు ఉద్యమం కొనసాగిస్తాం

**గార్ల, నవభూమి,మే 12:** గార్ల సమీపంలోని పాకాల ఏటిపై హైలేవల్ నిర్మాణం చేపట్టాడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ సిపిఐ పార్టీ పాకాల చెక్ డ్యాం పై చేపట్టిన నిరాహారదీక్షలు సోమవారం రెండోవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం హామీతో పాటు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రతి వర్షా కాలంలో పాకాల ఏరు పొంగి ప్రవహిస్తుండటంతో ఏటిపై నిర్మించిన రోడ్ వే కం చెక్ డ్యాం మూడు నెలల పాటు నీటిలో మునిగి పోయి ఉండటంతో మూడు నెలల పాటు గార్ల, డోర్నకల్, మహబూబాబాద్, కురవి మండలాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగించలేక ప్రజలు నానావస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పరిశీలన జరిపి రాం పురం సమీపంలో హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాగం రమేష్, ధూపాటి జనార్ధన్, సింగు రమేష్,దారావత్ వీరన్న, నాగేష్, మాగం లోకేష్, ఇరుగు వెంకటేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీలకు నిరసన తెలిపేందుకు వెళ్లే ఐద్వా, డివైఎఫ్ఐ నేతల అరెస్టు







**మిర్యాలగూడ నవభూమి మే 12:-** నాగార్జునసాగర్ బుద్ధ వనం సందర్శనకు మిస్ వరల్డ్ అందాల పోటీ దారులను వ్యతిరేకిస్తూ నిరసనకు వెళ్తున్న మిర్యాలగూడ ఐద్వా టూ టౌన్ అధ్యక్షురాలు, జిల్లా కమిటీ సభ్యురాలు కంచర్ల ఉర్మిళను ముందస్తుగా రవీంద్ర నగర్ ఆమె ఇంటి వద్ద సోమవారం అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా మిర్యాలగూడ ఐద్వా టూ టౌన్ కార్యదర్శి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన ముందస్తుగా పోలీసులు ఆమె ఇంటి వద్ద నుండి అరెస్టు చేసి మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్ళారు. అదేవిధంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.రవినాయక్, నాయకులు పఠాని శ్రీనివాస్ లను అరెస్టు చేసి రూరల్ పోలీసు స్టేషన్ లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీమంత్రి ఎర్రబెల్లి పరామర్శ

**బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పాలకుర్తి నవభూమి మే 12 :**జనగామ జిల్లా వడ్లకొండ గ్రామంలో బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,వ్యక్తిగత సహాయకులు కొలనుపాకా పరమేష్ తండ్రి కొలనుపాక సిద్ధులు ఆదివారం రాత్రి అనారోగ్యంతో మరణించగా,పరమేష్ సొంత గ్రామమైన వడ్లకొండలో జరిగిన అంతిమ యాత్రలోబీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం పాల్గొని,పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 14న మండలంలో భట్టి విక్రమార్క పర్యటన

**ఎర్రుపాలెం,నవభూమి,మే12:** ఈనెల 14వ తేదీ బుధవారం ఎర్రుపాలెం మండలంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించనున్నారని మండల కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. 14 వ తేది ఉదయం 10:30 గంటలకు మండలకేంద్రం ఎర్రుపాలెంలో 22 కోట్ల రూపాయలతో 50 పడకల హాస్పటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 11:30 గంటలకు కండ్రిక గ్రామం నుండి పెద్ద గోపవరం గ్రామం వరకు 2 కోట్ల 62 లక్షలు రూపాయలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12:15 గంటలకు బనిగండ్ల పాడు గ్రామం నుండి బంజరగ్రామం వరకు 5 కోట్ల74 లక్షలతో బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరగనున్నదని అన్నారు. మండల అధికారులు,మీడియా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ శాఖల అధ్యక్షులు,అన్ని క్లస్టర్ ఇన్చార్జిలు, అనుబంధ సంఘాలు అధ్యక్షులు,యువ జన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,అభిమానులు సకాలంలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# ఆలయ అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం

**అన్నపురెడ్డిపల్లి మే 12 నవభూమి:** వాగ్గేయకారుడు, పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జయంతిని అన్నపురెడ్డిపల్లి లోని అతి పురాతనమైన కాకతీయుల కాలం నాటి శ్రీ బాలాజీ వెంకటేశ్వర దేవస్థానం నందు అన్నమాచార్య విగ్రహంకు జయంతి వేడుకలు నిర్వహించని ఆలయ అధికారులపై చర్యలు తీసుకోవాలని, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న ఆలయ ఈవో, సిబ్బంది తీరుపై భక్తులు తీవ్ర అసంతృప్తితో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అన్నమాచార్య జయంతి కూడా గుర్తు కూడా లేదు అని ఆలయ నిర్వహణ ఏ రకంగా ఉన్నదో ఆలయ అధికారులు తీరిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నిర్వహణ ఏరకంగా ఉందో ఇంత పెద్ద మహా భక్తుడి జయంతిని నిర్వహించని ఆలయ అధికారులు తీరుపై భక్తులు అసహనంతో ఆరోపిస్తున్నారు. ఆలయ అధికారుల ఆలయ విధి నిర్వహణలో ఎంత పెద్ద శ్రద్ధగా పనిచేస్తున్నారు ఈ తీరుతో బహిర్గతం అవుతుందని గ్రామస్తులు ఆక్షేపిస్తున్నారు. వాగ్గేయకారుడు, పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జయంతిని ఆనాడు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం పునర్నిర్మాణ వ్యవస్థాపకులు, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిలువెత్తు విగ్రహం మారగాని శ్రీనివాసరావు అధ్యక్షతన నూతన విగ్రహ ఏర్పాటు చేసి ఆవిష్కరణ జరిగిన రెండు సంవత్సరాలు తన సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారుమే 12 న అన్నమాచార్య విగ్రహానికి జయంతి నిర్వహించకపోవడంపై శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో విగ్రహాన్ని చూసిన భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ఈవో ప్రవర్తనపై పలువురు ప్రముఖులు, భక్త జనం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇన్చార్జి ఈవోగా విధులు కొనసాగిస్తున్న పాకాల వెంకటరమణ ఆలయ సిబ్బంది ప్రవర్తనతో భక్తులకు తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో అన్నమాచార్య విగ్రహన్ని ఏర్పాటు తో ఆలయ ప్రాంగణంలో కొత్త శోభ సంతరించుకుంది. వేదపండితులు అభిషేకం చేసి ఘనంగా ప్రారంభించారుఅన్నమాచార్య నగర సంకీర్తనతో మార్మోగిన ఆలయ ప్రాంగణం ఆనాడు ఈనాడు బోసి పోయింది అని ప్రజలు గుసగుసలు వినిపిస్తున్నాయి. సర్వజీవులలో సర్వాత్మలకు ఆత్మ అయిన శ్రీహరిని చూస్తూ, తత్ఫలితంగా సమస్తాన్నీ ఆ భగవంతుని సంబంధంలోనే చూసేవాడు, సమస్తం ఆ దేవదేవునిలోనే నిత్యవిలసితమై ఉన్నదని ఎరిగి ఉండేవాడే భాగవతోత్తముడు ఈ నిర్వచనానికి నిలువెత్తు నిదర్శనం మన భక్త కవితా పితామహుడు అన్నమయ్యవారి తల్లిదండ్రులు శ్రీమాన్ నారాయణసూరి, లక్కమాంబ వైశాఖ పూర్ణిమనాడు జన్మించిన అన్నమయ్య 95 సంవత్సరాలు శ్రీవేంకటేశ్వరుని సంగీతమయ ఆరాధనలో తన్మయులై



జీవించారు. భగవత్ప్రేరణచే వైష్ణవ సంప్రదాయాన్ని స్వీకరించి పద కవితా పితామహుని గా ప్రసిద్ధి చెందారు. సుమారు 32,000 కీర్తనలు శ్రీవేంకటేశ్వరుని ప్రీత్యర్థం పాడిన మహోన్నత ధన్యజీవి మన అన్నమయ్యశ్రీమహావిష్ణువు నందక'మనే ఖడ్గం అంశతో జన్మించిన అన్నమాచార్యులు భగవదాజ్ఞపైనే రోజుకొక కీర్తన రాసే సంకల్పంతో ముందుకు సాగిస్వామి దివ్యానుగ్రహానికి పాత్రులయ్యారు భగవత్కీర్తనతో పరవశించే తన నాలుక ఇతరులను కీర్తించదని నిక్కచ్చిగా పలికిన కారణంగా ఆయన ఆనాటి రాజు క్రోధానికి గురైకారాగారానికి కూడ వెళ్ళారు. కానీ, శ్రీవేంకటేశ్వరుని కీర్తనా మహిమతో ఆయన చేతులకు వేసిన గొలుసులు వాటంతటవే తొలగి కింద పడ్డాయి. అదివో అల్లదివో శ్రీహరి వాసము అంటూ ప్రారంభమైన శ్రీఅన్నమయ్య అద్భుత కీర్తనాఝరి నిరంతరం స్వామివారి సమస్త కల్యాణ గుణాలను, పండుగలను, విలాసాలను, లీలలను, భక్తరక్షణ కార్యాలను ఆద్యంతం అభివర్ణిస్తుంటే, అందరం అలా మైమరిచి, పులకితులం కావాల్సిందే. వారి కీర్తనలలో సుమారు 12,000 మాత్రమే లభ్యమవుతున్నాయి. శ్రీఅన్నమాచార్యులు జన్మించిన ఊరు కడప జిల్లా రాజంపేట తాలూకాలోని తాళ్ళపాక. ఆ ఊరే ఆయనకు ఇంటిపేరు అయిందితిమ్మక్క, అక్కలమ్మ ఆయన సతీమణులు. అన్నమయ్య వంశీకులుకూడ మంచి కవులు'చందమామ రావో జాబిల్లి రావో' అని ఆయన రాసిన పాటను ప్రతీ ఇంట శాశ్వతంగా ప్రేమతో తల్లులు పాడుకుంటారుబ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే, పొడగంటిమయ్యా మిమ్ము పురుషోత్తమా', బ్రహ్మ కడిగిన పాదము కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు ముద్దుగారే యశోద ఏమొకో చిగురుటధరమున వంటి ఎన్నెన్నో భక్తి కీర్తనలు తిరుమల కొండలలో, భక్తుల గుండెల్లో నిరంతరం మారుమోగుతూనే ఉంటాయి సంకీర్తనలద్వారా శ్రీవేంకటేశ్వరుని నిత్యం ఆరాధించే సంప్రదాయాన్ని అన్నమయ్య తన తర్వాత తన పుత్రుడైన పెదతిరుమలయ్యకు అందించారువారే తన తండ్రి కీర్తనలను రాగి ఫలకాలపై రాయించి ఉంచడంతో నేటికి అవి మనకు భాగ్యవశాత్తుగా లభిస్తున్నాయి.

# 20న సార్వత్రిక సమ్మె

◆ **సిఐటియు ఆధ్వర్యంలో బిటిపిఎస్ సిఈ బిచ్చన్నకు సమ్మె నోటీసు**



మణుగూరు మే 12 నవభూమి ప్రతినిధి: కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ ల రద్దు కు వ్యతిరేకంగా మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బిటిపిఎస్ సిఈ బిచ్చన్నకు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కార్మిక,రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. సామాన్యులపై భారాలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు స్వదేశీ, విదేశీ సంపన్నులకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతుందని మండిపడ్డారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ తదితర నిత్యవసర సరుకుల ధరలను పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా విదేశీ కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆయన అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ వంటి కనీస సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనది ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలం చేస్తున్న కార్మిక, ఉద్యోగ ప్రజా సంఘాలపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్లో సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి, సామాన్యులపై భారాలు విధిస్తూ కార్పొరేట్ సంస్థల సంపన్నులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి ప్రజాధనాన్ని లూటీ చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులు అత్యధికంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు, నైనారపు నాగేశ్వరరావు, గడిదేశి మోహన్ రావు, అల్లి సుధాకర్ ఆర్ శ్రీను సాంబయ్య ఎగ్గడి రవి. శ్రీను. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి

## ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం మే 12 నవభూమి ప్రతినిధి:** ఎస్పీ రోహిత్ రాజు జిల్లా కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలో ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట మే 12 నవభూమి:** దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం పర్యటించారు. నల్లివారిగూడెం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వెంకన్న,వసంతరావు లను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన తాళ్ల శంకర్ కుమారుని పార్థివదేహాన్ని పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం మందలపల్లి సెంటర్ నుంచి దమ్మపేట శివారు నెమలిపేట వరకు జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనులను పరిశీలించారు.



## దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలి**



**ములకలపల్లి మే 12 నవభూమి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 20 న జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి అని పిలుపునిస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, పెట్టుబడి దారి అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. 29 కార్మిక చట్టాలను హక్కులను కాలరాస్తు కార్మిక వర్గ ఐక్యత ను దెబ్బ తిసే విధంగా వ్యవహరిస్తుతుందని కార్మిక వర్గనికి తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి అమలు చేసేందుకు కుట్ర పన్నిందని నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మికుల శ్రమ దోపిడి, 8 గంటల పని విధానం రద్దు కై కుట్ర మానుకోవాలి డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల పరిరక్షణకు దేశ కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్ లు ఉపసంహరించుకునేవరకు కేంద్ర ప్రభుత్వం పై పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించి గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని విస్తరించేందుకు నిధులు కేటాయించి బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ నివేదిక ప్రకారం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పోడియం వెంకటేశ్వర్లు, గౌరీ నాగేశ్వరరావు, మాలోతు రావూజా, నిమ్మల మధు, పాయం అమల, బైరు ప్రసాద్, గోపాగాని లక్ష్మీనరసయ్య, సోయం కృష్ణ, పద్దం తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ టెంపుల్‌లో పాల్వంచ విద్యార్థినీల నృత్య ప్రదర్శన





**పాల్వంచ టౌన్ మే 12 నవభూమి ప్రతినిధి:** తమిళనాడు రాష్ట్రంలోని శ్రీపురం (వెల్లూరు)లో గల గోల్డెన్ టెంపుల్ వారి నారాయినీ పీఠం సాంస్కృతిక వేదికపై పాల్వంచ శ్రీ సంతోషిని నాట్య నిలయం విద్యార్థినీలు చేసిన నృత్య ప్రదర్శన అలరిం చింది. డ్యాన్స్ టీచర్ రమాదేవి నేతృ త్వంలో 15 మంది నృత్య కళాకా రులు ప్రహర్షిత, ప్రత్యూష ,యోషిత, ధాత్రి, యశశ్విత ,వర్షిని, తన్మయ, లోకాక్షిత, కీర్తన, జశ్విత ,మాన్విత, మీనాక్షి, చైత్రిక డాన్స్ టీచర్ రమా దేవి, సమత ఐదు నృత్యాలను ప్రదర్శించారు. సాంస్కృతిక కమిటీ విద్యా ర్థులను ప్రశంసించారు. నాట్యాచార్య దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. చిన్నారులకు స్వామివారి ప్రసాదం, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు కుటుంబ సభ్యులకు గోల్డెన్ టెంపుల్ లో ఉచిత దర్శనం, వసతి, భోజన ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల ప్రదర్శన మంత్రముగ్ధులను చేసిందని కొనియాడారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సేవలు మరువలేనివి

**కాంగ్రెస్ నాయకులు అలవాల జనార్దన్ రావు**

**చింతకాని, నవభూమి, మే 12:** డిప్యూటీ సీఎం రాష్ట్ర ఆర్థిక విద్యుత్ ప్రణాళికా శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు అలవాల జనార్దన్ రావు కొనియాడారు. సోమవారం పందిళ్ళపల్లి గ్రామంలో లబ్ధిదారులైన బూసి నాగేశ్వరరావుకు 45 వేల రూపాయలు, సింగారపు నరసింహారావుకు 45 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అలవాల జనార్ధన్ రావు మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం ట్లేదు సిఫార్సు చేసి అందిస్తున్న మల్లు భట్టి విక్రమార్క పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించిన ఆర్థిక సహాయాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ల నాగ సురారెడ్డి, చల్ల బద్రారెడ్డి, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

